
ఫ్రీజాబ్ ఎలర్ట్.కామ్ – డైలీ పి.డి.ఎఫ్
అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు
కరెంట్ ఎఫైర్స్
క్విజ్
జాబ్ ఎలర్ట్స్
WWW.FREEJOBALERT.COM

# కమిటీలు

## ఫిబ్రవరి - 2019

### చందా కోచర్‌ని దోషిగా తెల్చిన కృష్ణ కమిటీ

వీడియోకాన్ గ్రూప్‌నకు రుణాల వివాదంపై విచారణ జరిపిన జస్టిస్ G.N. శ్రీకృష్ణ కమిటీ ఈ వ్యవహారంలో ప్రయివేట్ రంగ ICICI బ్యాంకు మాజీ చందా కోచర్‌ని దోషిగా తేల్చింది. కృష్ణ కమిటీని 2018 సం// వేశారు.

## జనవరి - 2019

### అమెరికా కాంగ్రెషనల్ కమిటీలో భారతీయ అమెరికన్

అమెరికాలో నిఘాపై ఏర్పాటైన కాంగ్రెషనల్ కమిటీలో భారతీయ అమెరికన్ చట్ట సభ్యుడు రాజాకృష్ణమూర్తికి చోటు లభించింది. ఈ మేరకు సభాపతి న్యాన్సీ పెలోసి ప్రకటించారు, దిని వలన ఈ ఘనత సోంతం చేసుకున్న తొలి దక్షిణాసియా వ్యక్తిగా కృష్ణమూర్తి నిలిచాడు.

### డిజిటల్ చెల్లింపులపై నందన్ నీలేకని కమిటీ

దేశంలో డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించేందుకు ఆధార్ రూపకర్త నందన్‌నీలేకని అధ్వర్యంలో అత్యున్నత స్థాయి అయిదుగురు సభ్యులను (RBI) నియమించింది. ఈ కమిటీని RBI మాజీ డిప్యూటి గవర్నర్ H.R. ఖాన్, కిషోర్ సాన్సి, అరుణాశర్మ, అజెయ్‌జైస్‌లు ఉన్నారు. తొలి సమావేశం జరిగిన 30 రోజుల్లో నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

### చిన్న పరిశ్రమల వృద్ధిపై సిన్హా కమిటీ

లఘు, చిన్న మధ్య తరహా పరిశ్రమల (MSME) అభివృద్ధిపై సలహాలు ఇచ్చేందుకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా U.K సిన్హా కమిటీని ఏర్పాటు చేసింది. ఎనిమిది మంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ కమిటికి మార్కెట్ రెగ్యులెటర్ SEBI మాజీ ఛైర్మన్ U.K. సిన్హా నేతృత్వం వహిస్తున్నారు.

## డిసెంబరు - 2018

### బియల్ జలాన్ కమిటీ

రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న మిగులు నిధులపై నిర్ణయం తీసుకోవడానికి ఎర్పాటైన నిపుణల కమిటీకి RBI మాజీ గవర్నర్ బియాల్ జలాన్ నాయకత్వం వహిస్తారు. ఈ కమిటీలో ఆరుగురు సభ్యులు ఉంటారు. రాకెశ్ మోహన్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

### అభయ్ బంగ్ కమిటీ

గిరిజనుల ఆరోగ్యంపై ట్రైబల్ హెల్త్ ఇండియా పేరిట డాక్టర్ అభయ్ బంగ్ నేతృత్వంలో నిపుణుల కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది దీని ప్రకారం గిరిజనులలో 50% మంది బరువు తక్కువగా ఉన్నారు.

## జులై - 2018

### కనీస మద్దతు ధర

కేంద్ర ప్రభుత్వం 2018-19 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటించింది. కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినేట్ కమిటీ ప్రధానమంత్రి నేతృత్వంలో ఆమోద ముద్ర వేసింది. వ్యయం - కుటుంబ శ్రమ, కూలీల ఖర్చులను పరిగణలోనికి తీసుకొని వ్యవసాయ వ్యయాలు, ధరల కమీషన్ (CACP) నిర్ణయించిన పెట్టుబడి వ్యయంపై కనీసం 50% అధిక ఆదాయం వచ్చేలా ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. తాజా ధరలు ప్రకారం వరి (సాధారణ) - రూ. 1750, వరి (గ్రేడ్ ఎ) - రూ. 1770, రాగులు - రూ. 2,897 , కందులు - రూ. 5,675, పెసలు - రూ. 6975, వేరుశనగ - రూ.4890, పత్తి (పొడవుపింజ) - రూ. 5,450గా ధరలను నిర్ణయించారు.

### మూక హింస నియంత్రణపై సిఫార్సులకు 2 కమిటీలు

మూక హింస, మూకలు హత్యలకు పాల్పడే సంఘటనల నియంత్రణకున్న మార్గాలను, చట్టపరమైన చర్యలను సూచించేందుకు కేంద్ర ప్రభుత్వం 2 ఉన్నతస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక కమిటికి కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వం వహిస్తారని, మరొక కమిటీకి హోం శాఖ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వం వహిస్తారని తెలిపారు.

## జూన్-2018

### సెజ్ విధానాలపై అధ్యయనానికి బృందం

దేశంలోని ప్రత్యేక ఆర్థిక మండళ్ళ విధి విధానాలపై అధ్యయనానికి కేంద్ర పరిశ్రమల శాఖ పలువురు వ్యాపారవేత్తలతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. భారత ఫోర్జ్ ఛైర్మన్ బాబా కళ్యాణి ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్నారు.

### మెట్రో ప్రమాణాలకు కమిటీ

దేశంలోని వివిధ నగరాల్లో ఉన్న మెట్రో రైల్ వ్యవస్థలకు ప్రమాణాలను నిర్దేశించేందుకు ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీకి మెట్రోమ్యాన్ శ్రీధరన్ నేతృత్వం వహిస్తారు.

## మే-2018

### చైనాలో SCO కల్చరల్ మీటింగ్

చైనాలో 15వ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కల్చరల్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌కి భారతదేశం మొదటిసారి హాజరు అయింది. 2017 సంవత్సరం నుండి ఇండియా షాంఘైలో పూర్తి సభ్యత్వం కలిగి ఉంది.

## ఏప్రియల్-2018

### ఉలన్‌బటర్‌లో ఇండియా - మంగోలియా జాయింట్ కమిటి

ఇండియా మంగోలియా జాయింట్ మీటింగ్ ఉలన్ బటర్‌లో జరిగింది. ఈ మీటింగ్‌కి సుష్మా స్వరాజ్ హాజరు అయినారు. ఈ మీటింగ్‌లో వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక విషయాలపై చర్చలు జరిగాయి.

## మార్చి-2018

### RBI ఏర్పాటు చేసిన మాలెగాప్ కమిటీ

RBI అవినీతి పరంగా ఇచ్చేలోన్స్ మరియు అకౌంట్స్ అడిట్ పై YH మాలెగాప్ కమిటీని ఏర్పాటు చేసింది. YH మాలెగాప్ సెంట్రల్ బోర్డు డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

### మహానది వాటర్ సమస్యపై ట్రిబ్యునల్ ను నియమించిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం మహానది వాటర్ పై ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ను నియమించింది. ఈ సమస్య ప్రధానంగా ఒడిషా, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల మధ్య వివాదం నెలకొంది. ఈ ట్రిబ్యునల్ 1956 చట్ట ప్రకారం తీర్పునిస్తుంది.

### BHEL తో ISRO ఒప్పందం

ISRO టెక్నాలజీని విస్తరించే మార్గంలో BHEL (Bharat Hevy Electricals Limited) తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ఇస్రో ప్రధాన ఆఫీసు బెంగుళూరులో జరిగింది.

# కమిటీలు

## ఫిబ్రవరి - 2019

1) ఏ కమిటీ విడియోకాన్ గ్రూపునకు రుణాల వివాదంపై చందాకోచర్‌ను దోషిగా ప్రకటించింది ?

(A) కృష్ణ కమిటీ
(B) వాఘేలా
(C) రతన్
(D) ఏదికాదు

Ans:- A

## జనవరి - 2019

1) అమెరికా కాంగ్రెషనల్ కమిటీలో నియమితులయిన భారతీయ అమెరికన్ ఎవరు ?

(A) రామకృష్ణ అయ్యార్
(B) అశోక్ చంద్ర
(C) రాజాకృష్ణ మూర్తి
(D) ఏదికాదు

Ans:- C

2) డిజిటల్ చెల్లింపులపై RBI ఎవరి ఆధ్వర్యంలో కమిటీని నియమించింది ?

(A) నందన్ నీలేకని
(B) విజయ్‌దోర
(C) రెహ్మాన్‌ఖాన్
(D) ఆచార్యవిగ్

Ans: A

3) లఘు, చిన్న పరిశ్రమల అభివృద్ధిపై వేసిన కమిటీకి ఎవరు నేతృత్వంలో వహిస్తున్నారు ?

(A) U.K. సిన్హా
(B) రామ్‌నారాయణ్
(C) రమీయర్
(D) ఏదికాదు

Ans: A

## డిసెంబరు 2018

1) బియల్ జలాన్ కమిటీ దేనిపై వేశారు ?

(A) మానీ పాలసీ
(B) మిగులు నిధులపై
(C) రిజర్వుమానీ
(D) ఏదికాదు

Ans: B

*Download Telugu Daily PDF from*: http://www.freejobalert.com/dailypdftelugu

## జులై - 2018

1) కేంద్రం ఎన్ని రకాల పంటలకు కనీస మద్దతుధర ప్రకటించింది?
(A) 13
(B) 14
(C) 10
(D) 20
Ans:B

2) మూక హింస నియంత్రణపై సిఫార్సులకు కేంద్ర ఎన్ని కమిటీలను నియమించింది?
(A) 2
(B) 4
(C) 8
(D) 1
Ans:A

సెజ్ విధానాలపై అధ్యయన బృందానికి ఎవరు నేతృత్వం వహిస్తున్నారు?
(A) బాబా కళ్యాణి
(B) మహాజన్
(C) ఠాగూర్
(D) రవివర్మ
Ans:A

మెట్రో ప్రమాణాల కమిటీకి ఎవరు నేతృత్వం వహిస్తారు?
(A) శ్రీశంకర్
(B) రాఘువేంద్ర
(C) శ్రీధరన్
(D) శ్రీకృష్ణ
Ans:C

## మే-2018

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కల్చరల్ మీటింగ్ ఎక్కడ జరిగింది?
(A) చైనా
(B) అమెరికా
(C) ఇండియా
(D) నేపాల్
Ans:A

## ఏప్రియల్-2018

ఇండియా - మంగోలియా జాయింట్ మీటింగ్ ఎక్కడ జరిగింది?
(A) ఉలన్ బటర్
(B) బుడపెస్టు
(C) కవరట్టి
(D) మాస్కో
Ans:- A

## మార్చి-2018

బ్యాంకులలో జరిగే అవినీతిపై RBI ఏర్పాటు చేసిన కమిటీ పేరు ఏమిటి ?
(A) రంగరాజన్
(B) రాజ్ కమిటీ
(C) Y.H. మాలెగాప్
(D) హున్స్ రాజ్
Ans:- C

ఏ నది వాటర్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్ ను నియమించింది ?
(A) గంగానది
(B) మహానది
(C) బ్రహ్మణినది
(D) సరస్వతి
Ans:- B

ISRO ఏ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది ?
(A) BHEL
(B) BARC
(C) DRDO
(D) ECIL
Ans:- A